క్లుప్తంగా

నేడు భీమవరంలో ట్రాఫిక్ మళ్లింపు

సాక్షి, భీమవరం: భీమవరం ప్రకాశంచౌక్‌లో రూపాంతర దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా బుధవారం పట్టణంలో ట్రాఫిక్ డైవర్షన్ ఇచ్చినట్లు డీఎస్పీ బి.శ్రీనాథ్ తెలిపారు. పాలకొల్లు నుంచి వచ్చే భారీ వాహనాలు రిలయన్స్ పెట్రోల్ బంక్ నుంచి బైపాస్ మీదుగా వెళ్లాలని, ఉండి, తాడేపల్లిగూడెం వైపు నుంచి వచ్చే వాహనాలు బైపాస్ మీదుగా పాలకొల్లు వైపు వెళ్లాలని సూచించారు. లక్ష్మీటాకీస్ సెంటర్ నుంచి ప్రకాశం చౌక్ వరకూ రోడ్డు పూర్తిగా వేసివేయనున్నందున ప్రజలు, వాహనదారులు గమనించి సహకరించాలని కోరారు.

నలుగురు పేకాటరాయుళ్ల అరెస్టు

భీమవరం అర్బన్: భీమవరం రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం ఎస్సై బి.మోహన్‌రావు తన సిబ్బందితో యనమదుర్రు గ్రామంలో పేకాట శిబిరంపై దాడి చేసి నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి రూ.1,650 స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

విద్యార్థి, తల్లి ఉమ్మడి బ్యాంక్ ఖాతా తెరవాలి

సాక్షి, భీమవరం: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న జగనన్న విద్యాదీవెన పథకం పొందడానికి విద్యార్థి, తల్లి ఉమ్మడి బ్యాంక్ ఖాతా కలిగి ఉండాలని వెనుకబడిన సంక్షేమ, సాధికారతాధికారి జీవీఆర్ఎస్‌కేఎస్ఎస్ గణపతిరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. జగనన్న విద్యాదీవెన పథకంలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పొందడానికి ఇప్పటి వరకు విద్యార్థుల తల్లి బ్యాంకు ఖాతాలో సొమ్ములు జమ చేసేవారని, ఇక నుంచి ఉమ్మడి ఖాతాలో జమ చేస్తారన్నారు. కొత్తగా ప్రారంభించే బ్యాంకు ఖాతాలో విద్యార్థి ప్రాథమిక ఖాతాదారునిగా, తల్లి ద్వితీయ ఖాతాదారునిగా ఉండాలని గణపతిరావు సూచించారు. బ్యాంకు ఖాతాలను ఈనెల 24వ తేదీలోపుగా తెరచి విద్యార్థులు సంబంధిత సచివాలయాల్లో ఉమ్మడి ఖాతా జిరాక్స్ కాపీలను అందచేయాలని, అయితే ఎస్సీ విద్యార్థులు, చివరి సంవత్సరం చదువుతున్న విద్యార్థులకు ఉమ్మడి బ్యాంక్ ఖాతాలు అవసరం లేదని గణపతిరావు స్పష్టం చేశారు.

అంగన్‌వాడీ కేంద్రానికి ఉపకరణాల బహూకరణ

ఉండి: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధికారులు మండలంలోని వాండ్రం గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రానికి టీవీ, ట్యాబ్, ఆర్‌ఓ వాటర్ ఫిల్టర్‌ను మంగళవారం అందజేశారు. భీమవరం రీజినల్ మేనేజర్ కె.నాగసేనరాజు, ఉండి బ్రాంచ్ మేనేజర్ నాగబాబు అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి ఉపకరణాలను సర్పంచ్ దాసరి వెంకటకృష్ణ, వైఎస్సార్ సీపీ మండలాధ్యక్షుడు, ఎంపీటీసీ పీవీఆర్‌కే ఆంజనేయరాజు, పంచాయతీ కార్యదర్శి జేవీటీ నాయుడు చేతుల మీదుగా అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, అంగన్‌వాడీ సిబ్బంది పాల్గొన్నారు.

నూతన కార్యవర్గం ఎన్నిక



గౌడ సంక్షేమ సంఘ నూతన కార్యవర్గం

పాలకోడేరు: స్థానిక పాపన్న గౌడ్ మండపం వద్ద మంగళవారం గౌడ సంక్షేమ సంఘ నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘ గౌరవాధ్యక్షుడు యిర్రింకి శ్రీనివాస్, అంగర సుబ్బారావులు నూతన కార్యవర్గాన్ని ప్రకటించారు. సంఘ అధ్యక్షునిగా కారింకి సాయిబాబు, ఉపాధ్యక్షునిగా చిటకన పుల్లయ్య, కార్యదర్శిగా బెజవాడ సుబ్బారావు, సహాయ కార్యదర్శిగా తొంటా చిన్న సత్యనారాయణ, కోశాధికారిగా సురేష్ స్వామి, గౌరవ సలహా కమిటీ సభ్యుడు, కమిటీ మెంబర్లను ఎన్నుకున్నారు. సంఘ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని నూతన కార్యవర్గం తెలిపింది. త్వరలోనే కార్తీక వనసమారాధన ఏర్పాటు చేస్తామన్నారు.

పంచారామ క్షేత్రంలో ప్రత్యేక పూజలు



పార్వతీదేవి అమ్మవారు

భీమవరం (ప్రకాశం చౌక్): భీమవరం పంచారామ క్షేత్రం శ్రీ ఉమా సోమేశ్వరజనార్దన స్వామివారి దేవస్థానం నందు కార్తీక మాస మహోత్సవాలు వైభవంగా ప్రారంభమయ్యాయి. మంగళవారం తెల్లవారు జామున నుంచే స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక అలంకరణ చేసి పూజలు చేశారు. అలాగే దేవస్థానంలో కొలువైన శ్రీ పార్వతీదేవి అమ్మవారికి, అన్నపూర్ణాదేవికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. దేవస్థానం కార్యనిర్వహణ అధికారి డి.రామకృష్ణంరాజు, ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది, అర్చకులు పర్యవేక్షించారు.

జగనన్న ప్రభుత్వంలో పేదోడు బాగుపడ్డాడు

- గత ప్రభుత్వంలో ఊళ్లో పెద్దరికం బాగుపడింది
- మేలు జరిగితేనే ఓటు వేయండని అడుగుతున్నాం
- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



ఆకివీడు: దుంపగడప గ్రామంలో మాట్లాడుతున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



పాలకోడేరు: గొల్లలకోడేరులో డిస్‌ప్లే బోర్డును ఆవిష్కరిస్తున్న ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, నాయకులు

ఆకివీడు: జగనన్న ప్రభుత్వంలో పేదోడు బాగుపడితే, చంద్రబాబు ప్రభుత్వంలో ఊళ్లో పెద్దరికం బాగుపడిందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు చెప్పారు. ‘ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..’ కార్యక్రమం మండలంలోని దుంపగడప గ్రామంలో మంగళవారం జరిగింది. ఈ సందర్భంగా సచివాలయం వద్ద డిజిటల్ బోర్డును ఆయన ఆవిష్కరించారు. అనంతరం పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా జరిగిన సభలో పీవీఎల్ మాట్లాడుతూ పార్టీని అడ్డుపెట్టుకుని పెత్తనం చేసిన వారి వల్ల ఊళ్లో మీకు ఏ విధమైన లబ్ధి జరగలేదన్నారు. వారు మాత్రం బాగుపడ్డారని చెప్పారు. తెలుగుదేశం నాయకుల్ని నమ్మవద్దని పీవీఎల్ అన్నారు. మీ భవిష్యత్ మీరే నిర్ణయించుకోవాలన్నారు. టీడీపీ నాయకులు చెప్పే దొంగ మాటల్ని అసలు పట్టించుకోవద్దన్నారు. గత ఎన్నికల్లో మాకు ఓటు వేయకపోయినా జగనన్న ఆశయంతో పార్టీలకతీతంగా, కులాలకతీతంగా సంక్షేమ, అభివృద్ధి పథకాల్ని అమలుజేస్తున్నామని చెప్పారు. దుంపగడప గ్రామంలో రూ.37.20 కోట్ల విలువైన సంక్షేమ, అభివృద్ధి పథకాలు అమలుజేశామన్నారు. మేము చేసిన పనుల్ని నిర్భయంగా చెబుతున్నాం, పంచాయతీ వద్ద డిజిటల్ బోర్డులో పొందుపరచి మరీ మీకు చెబుతున్నామని పీవీఎల్ చెప్పారు. మాయ మాటలు, అబద్ధాలు చెప్పి ఓట్లు అడగవద్దని నాలుగున్నరేళ్ళలో మనం చేసిన పనుల్ని ప్రజలకు వివరించి, నిజాలు చెప్పండని మమ్మల్ని పంపించారన్నారు. మీకు మేలు జరిగితేనే ఓటు వేయండని చెప్పే నాయకుడు దేశంలో ఎక్కడైనా ఉన్నాడా అంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఒక్కరేనని మీరైనా, నేనైనా ధైర్యంగా చెప్పగలమన్నారు. గ్రామంలో కాలేజీ అభివృద్ధికి రూ.కోటి పనులు చేపట్టామన్నారు. రహదారులు, డ్రైయినేజీ సౌకర్యాలు కల్పించామన్నారు. నాడు నేడు పనులతో రూ.46 లక్షలతో పాఠశాలల్ని అభివృద్ధి చేశామని చెప్పారు. మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో 80 మందికి పైగా ఇళ్ల స్థలాలిస్తే, గ్రామంలోని టీడీపీ నాయకుడు వాటిని పూడ్చేందుకు రూ.30 వేలు నుంచి రూ.50 వేల వరకూ వసూలు చేశారని చెప్పారు. పేదలకిచ్చిన భూమిని ప్రభుత్వమే పూడ్చి ఇళ్లు నిర్మించుకునేందుకు రూ.1.80 లక్షలు సహాయం చేస్తుందని చెప్పారు. టీడీపీ నాయకుల స్వార్థానికి మీరు నేటికీ సొంత ఇంటి కలను నెరవేర్చుకోలేకపోయారని పీవీఎల్ అన్నారు. త్వరలోనే ఆ ప్రాంతాన్ని లేఅవుట్ చేసి పట్టాదారులకు భూమి అప్పగించి, ఇళ్లు నిర్మించుకునేందుకు లైన్ క్లీయర్ చేస్తామన్నారు. పట్టాలు లేని వారికి పట్టాలిస్తామన్నారు. మీ అందరి అభివృద్ధిని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మనస్సులో పెట్టుకున్నారని, మీరు కూడా అదే రీతిలో ఆయనకు సహకరిస్తారని కోరుతున్నానన్నారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు(యండగండి శ్రీను), ఎంపీపీ కఠారి జయలక్ష్మి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు అన్యం కృష్ణ, మండల బూత్ కన్వీనర్ అంబటి రమేష్, షేక్ హుస్సేన్, పార్టీ గ్రామ అధ్యక్షుడు కొట్టు మాణిక్యాలరావు, కోయ అయ్యన్న, కురెళ్ల పోలు, కవిటపు సుబ్రహ్మణ్యం, పి.బలరామరాజు, తమ్మ అంజిబాబు, కొల్లాటి ధర్మకేతులు, కె.తవిటినాయుడు, పిన్నమరాజు సన్ని, వీరబాబు, పి.సీతారామరాజు, దావులూరి ప్రిస్కిల్లా పాల్గొన్నారు. స్థానిక నగర పంచాయతీ పరిధిలో ‘ఏపీకి జగనే ఎందుకు కావాలంటే’ కార్యక్రమం మాదివాడ కల్యాణ మందిరంలో చైర్‌పర్సన్ జామి హైమావతి అధ్యక్షతన జరిగింది. కమిషనర్ జి.కృష్ణమోహన్, పలువురు కౌన్సిలర్లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

మళ్లీ జగనన్నే సీఎం కావాలి

పాలకోడేరు: మళ్లీ జగనన్నే సీఎం కావాలని ఎంపీపీ భూపతిరాజు చంటిరాజు, సర్పంచ్ కుక్కల లక్ష్మి అన్నారు. మంగళవారం ‘ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..’ కార్యక్రమం గొల్లలకోడేరు సచివాలయంలో జరిగింది. పార్టీ పతాకాన్ని ఎగురవేయడమే కాకుండా, సచివాలయ పరిధిలో అమలు చేసిన ప్రభుత్వ సంక్షేమ పథకాలను, లబ్ధిదారుల సంఖ్యను, ఎంత మేరకు లబ్ధి పొందారో వివరిస్తూ, బోర్డును ప్రదర్శించారు. అనంతరం ఎంపీపీ చంటిరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు, వలంటీర్లు ఇంటింటికీ తిరిగి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరిస్తూ, బ్రోచర్లు పంచారు. కార్యక్రమంలో సర్పంచ్ కుక్కల లక్ష్మి, కలిదిండి శ్రీనివాస వర్మ, పార్టీ మండల అధ్యక్షురాలు కటిక శ్రీదేవి, చెల్లబోయిన పాపారావు, బొక్కా రాంబాబు, జీవీ నరసింహారావు, పచ్చమట్ల ఉమాదేవి, నేతల సాల్మన్ రాజు, విస్సాకోడేరు సర్పంచ్ బొల్లా శ్రీనివాస్, జేసీఎస్ జిల్లా మండల కన్వీనర్ పాలా రాధాకృష్ణ, ఇన్‌చార్జ్ ఎంపీడీవో కాకర్లమూడి నాగేంద్ర కుమార్ పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్ పాలన

భీమవరం అర్బన్: ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు అన్నారు. భీమవరం మండలంలోని రాయలం గ్రామంలో మంగళవారం వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ తిరుమాని ఏడుకొండలు అధ్యక్షతన ‘ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే..’ కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందుగా పంచాయతీ కార్యాలయంలో గ్రామానికి గత నాలుగున్నరేళ్లలో అందిన సంక్షేమ లబ్ధి వివరాల బోర్డును ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల మాట్లాడుతూ గత టీడీపీ ప్రభుత్వంలో 2014లో ఎన్నికల సమయంలో నెరవేరని 600 హామీలను ఇచ్చి తీరా అధికారం చేపట్టాక ఏ ఒక్క హామీని నెరవేర్చలేదన్నారు. దీంతో ప్రజలు 2019లో చంద్రబాబును 23 సీట్లకే పరిమితం చేశారన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజా సంకల్పయాత్ర ద్వారా అన్నివర్గాల సమస్యలను తెలుసుకుని మేనిఫెస్టోలో పెట్టి నవరత్నాలు ద్వారా ఆదుకుంటున్నారన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు కాండ్రేగుల నరసింహారావు, ఉభయ గోదావరి సేవాదళ్ కన్వీనర్ చినిమిల్లి వెంకట్రాయుడు మాట్లాడారు. కార్యక్రమంలో మండల జేసీఎస్ కన్వీనర్ కోమటి రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అవినీతి రహిత పాలన జగన్ సొంతం

కాళ్ల: అవినీతికి తావులేని పరిపాలన అందిస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి అందరూ అండగా నిలవాలని రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ చైర్మన్ పాతపాటి శ్రీనివాసరాజు అన్నారు. మంగళవారం మండల కేంద్రం కాళ్లలో ‘ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..’ కార్యక్రమాన్ని నిర్వహించారు. తొలుత గ్రామంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమాన్ని తెలుపుతూ ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డును ప్రారంభించారు. వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ గ్రామానికి గత నాలుగున్నరేళ్లలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. గ్రామంలో ఇప్పటి వరకు సుమారు రూ.18.50 కోట్లు సంక్షేమం, అభివృద్ధి రూపంలో ప్రజలకు అందించినట్లు తెలిపారు. గ్రామంలో గృహ సారథులు, వలంటీర్లు, కన్వీనర్లు ప్రతి ఇంటికి వెళ్లి గత ప్రభుత్వంలో అందించిన సంక్షేమం, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో చేకూరిన లబ్ధికి మధ్య తేడాను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఎవరి పాలనలో ప్రజలకు మేలు జరిగిందో వివరించాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ పెనుమత్స విశ్వనాథరాజు, ఎంపీటీసీ సత్యవతి, మండల కన్వీనర్ గణేష్న రాంబాబు, ఆకివీడు ఏఎంసీ ఉపాధ్యక్షుడు గంటా ఆనందరావు, డైరెక్టర్ నిమ్మల వెంకటరత్నం, పార్టీ నాయకులు, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలన కొనసాగాలంటే జగనన్నే రావాలి

భీమవరం(ప్రకాశం చౌక్): సంక్షేమ పాలన కొనసాగాలంటే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మరోసారి రాష్ట్రానికి ముఖ్యమంత్రి కావాలని వైఎస్సార్ సీపీ పట్టణ అధ్యక్షుడు తోట భోగయ్య, గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు, బీసీ జిల్లా సంక్షేమ సంఘం అధ్యక్షుడు కోడే యుగంధర్ అన్నారు. ‘వై ఏపీ నీడ్స్ జగన్’ కార్యక్రమం మంగళవారం భీమవరం 11వ వార్డులో నిర్వహించారు. ముందుగా వార్డులో పార్టీ నాయకులు ర్యాలీ నిర్వహించి జెండాను ఆవిష్కరించారు. అనంతరం వార్డులో జరిగిన సభలో వారు మాట్లాడుతూ ఎన్నడూ లేని విధంగా ఇచ్చిన హామీలను 99 శాతం అమలు చేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్రప్రదేశ్‌కు తిరిగి ఎందుకు ముఖ్యమంత్రి కావాలో వివరించారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి ఏఎస్ రాజు, మద్దుల కరుణకుమార్, నల్లం రాంబాబు, కందికట్ల ఎడ్వర్డ్, గాదిరాజు తాతరాజు, మాదిరెడ్డి శ్రీనివాస్, రేవూరి గోగురాజు, నందమూరి ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

99 శాతం హామీల అమలు

వీరవాసరం: బడుగు బలహీన వర్గాల సంక్షేమం కోసం కృషి చేసిన వ్యక్తి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి మాత్రమేనని ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాల దుర్గా నాగమల్లేశ్వరరావు తెలిపారు. వీరవాసరంలో ‘ఏపీకి జగనే ఎందుకు కావాలంటే..’ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. పేదల తరపున పెత్తందార్లతో యుద్ధం చేస్తున్నందుకు జగనన్న వచ్చాక ప్రతి పేదవాడు తలెత్తుకుని బతుకుతున్నందుకు.. దేశంలో ఎక్కడాలేని సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు అమలు చేస్తున్నందుకు.. ఈ నాలుగున్నర ఏళ్లలో జగనన్న పాలనలో జరిగిన మంచిని ప్రజలకు చెప్పేందుకు.. 2019లో ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చిన విషయాన్ని మేనిఫెస్టో చూపిస్తూ వివరించి, మళ్లీ జగనన్నని సీఎంగా చేసుకోవాలని చెప్పే అద్భుతమైన కార్యక్రమమే ‘వై ఏపీ నీడ్స్ జగన్’ అని వివరించారు. రెండో సచివాలయం పరిధిలో సుమారు రూ.60 కోట్ల మేర అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది అన్నారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మానుకొండ ప్రదీప్‌కుమార్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ కడలి ధర్మారావు, సర్పంచ్ చికిలే మంగతాయారు, గొలగాని సత్యనారాయణ, గూడూరి ఓంకార్, తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాటకు కట్టుబడిన సీఎం జగన్

ఉండి: ప్రజలకు ఇచ్చిన మాటకు కట్టుబడి నెరవేర్చాడు కనుకనే రాష్ట్రానికి మళ్ళీ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రి కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని ఎంపీపీ ఇందుకూరి శ్రీహరి నారాయణరాజు, జెడ్పీటీసీ రణస్తుల కనకదుర్గ మహంకాళి అన్నారు. ఉండి మండలం చెరుకువాడలో ‘వై ఏపీ నీడ్స్ జగన్’ కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ కొండవేటి సాంబశివరావు(శివయ్య) ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పతాకాన్ని, సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించిన నాయకులు మాట్లాడుతూ గత ఎన్నికల్లో చెప్పిన దానికంటే మరిన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు నేరుగా అందించారు కనుకనే ప్రజలను ఓటు అడిగే హక్కు ,ధైర్యం వైఎస్సార్ సీపీ నాయకులకు మాత్రమే ఉందని అన్నారు. అంతే కాకుండా ఇంటింటికీ వెళ్ళి ప్రభుత్వ పథకాలు వివరిస్తుంటే స్వయంగా లబ్ధిదారులు హారతులు పట్టి స్వాగతం పలుకుతున్నారన్నారు. వైఎస్సార్ సీపీ జెండా మోస్తున్నందుకు ప్రతి కార్యకర్త ఎంతో గర్వపడుతున్నారన్నారు. ఇదంతా కేవలం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలన వల్లనే లభించిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు నిజాయితీగా ఎటువంటి అవినీతికి తావులేకుండా అందిస్తున్నారు కనుక ప్రజలంతా మళ్ళీ మళ్ళీ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఉండాలని కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు కొండవేటి సత్యనారాయణ, రాష్ట్ర జానపద కార్పొరేషన్ డైరెక్టర్ గులిపల్లి అచ్చారావు, క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ కొర్రపాటి అనిత, ఎంపీటీసీ చిగురుపాటి క్రిష్టాఫర్, రణస్తుల మహంకాళి, ఉండి కోపరేటివ్ బ్యాంక్ చైర్మన్ పేరిచెర్ల సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

నేడు కలిసిపూడిలో వై ఏపీ నీడ్స్ జగన్

ఉండి: మండలంలోని కలిసిపూడి గ్రామంలో బుధవారం ఉదయం 10 గంటలకు వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు పీవీఆర్‌కే ఆంజనేయరాజు తెలిపారు. పార్టీ శ్రేణులు పాల్గొనాలని కోరారు.



భీమవరం(ప్రకాశం చౌక్): భీమవరం 11వ వార్డులో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న నాయకులు



ఉండి: చెరుకువాడలో పాల్గొన్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నాయకులు



కాళ్ల: గ్రామంలో డిజిటల్ బోర్డ్‌ను ప్రారంభిస్తున్న శ్రీనివాసరాజు, నాయకులు

రాజకీయాలకు అతీతంగా గ్రామాల అభివృద్ధి

డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు



కలిగొట్లలో నిర్మాణ పనులకు భూమిపూజ చేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు

ఉండి: రాజకీయాలకు అతీతంగా ప్రతి గ్రామాన్ని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభివృద్ధి చేస్తున్నారని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. ఉండి కలిగొట్లలో రూ.67 లక్షలతో చేపట్టే పలు నిర్మాణ పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు చింతలపాటి రఘుపతిరాజు(రఘు) ఆధ్వర్యాన నిర్వహించిన సమావేశంలో నర్సింహరాజు మాట్లాడుతూ గ్రామాల్లో శివారు ప్రాంతాలకు కూడా తాగునీరు అందించాలనే సదుద్దేశ్యంతో అవసరమైన ప్రాంతాల్లో ఫిల్టర్ బెడ్‌లు, ఓహెచ్ఎస్ఆర్ ట్యాంక్‌లు, సంపుల నిర్మిస్తున్నట్లు తెలిపారు. నియోజకవర్గంలోని 20 గ్రామాల్లో ఇప్పటికే ఓహెచ్ఎస్ఆర్‌ల నిర్మాణం చేపట్టినట్లు చెప్పారు. అలాగే శివారు ప్రాంతాలకు, తాగునీరు వెళ్లని ప్రాంతాలకు పైపులైన్ విస్తరణ చేస్తున్నామని తెలిపారు. గ్రామమంతా టీడీపీకి అనుకూలంగా ఉన్నా వెంకయ్య వయ్యేరుపై బ్రిడ్జ్ నిర్మాణంతో పాటు పలు అభివృద్ధి పనులకు, గ్రామాభివృద్ధికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కట్టుబడి ఉన్నారని చెప్పారు. ఎవరి ప్రభుత్వంలో ఎక్కువ అభివృద్ధి జరిగింది, ఎవరు సంక్షేమ పథకాలు ఇచ్చారు అని ప్రజలంతా ఆలోచించాలని అన్నారు. ఇప్పటికే 58 సచివాలయాల్లో గడప గడపకు మన ప్రభుత్వం పూర్తిచేసి దాని ద్వారా వచ్చిన నిధులు రూ.12 కోట్లతో గ్రామాలలోని ప్రధాన సమస్యలు పరిష్కరించామన్నారు. కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ చింతలపాటి వెంకట్రామరాజు, సర్పంచ్ ఎం.సూర్యనారాయణ, చింతలపాటి రామాంజనేయరాజు, చింతలపాటి శ్రీహరిరాజు, ఆరేడు సర్పంచ్ కట్రెడ్డి బ్రహ్మానందం, రుద్రరాజు వెంకట సుబ్బరాజు, గెడ్డం భాగ్యరాజు, కృష్ణ, ముదునూరి విశ్వనాధరాజు, ముదునూరి సీతారామరాజు, వేండ్రపు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్లను ప్రారంభించిన పీవీఎల్

ఆకివీడు: మండలంలోని దుంపగడప గ్రామంలో పలు ప్రాంతాల్లో సీసీ రోడ్లను మంగళవారం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు ప్రారంభించారు. గడప గడపకు కార్యక్రమంలో ఇచ్చిన రూ.20 లక్షల వ్యయంతో బోసు కాలనీ, పల్లెపాలెం, తిమ్మరాజు కాలనీలో నిర్మించిన సీసీ రోడ్లను ఆయన ప్రారంభించారు. ఆయా ప్రాంతాల్లోని మరి కొన్ని రోడ్లు నిర్మించాలని, డ్రైయినేజీ సౌకర్యం కల్పించాలని ప్రజలు కోరారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వేగేశ్న వెంకట్రాజు, ఎంపీపీ కఠారి జయలక్ష్మి, త్రిసభ్య కమిటీ చైర్మన్ కేశిరెడ్డి మురళీ, మండల బూత్ కన్వీనర్ అంబటి రమేష్, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు కొట్టు మాణిక్యాలరావు, నాయకులు పాల్గొన్నారు.

మనిషిని పీల్చేసే వ్యాధి షుగర్

నియంత్రణే మార్గం



మాట్లాడుతున్న లయన్స్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు

ఆకివీడు: మనిషిని నిలువునా పీల్చేసే షుగర్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని లయన్స్ జిల్లా గవర్నర్ గట్టిం మాణిక్యాలరావు పిలుపునిచ్చారు. లయన్స్ క్లబ్‌ల ఆధ్వర్యంలో ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవం సందర్భంగా స్థానిక లయన్స్ భవనంలో ఉచిత షుగర్ నిర్ధారణ రక్త పరీక్షలు, బీపీ, కిడ్నీ, గుండె, కంటి పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాణిక్యాలరావు హాజరై మాట్లాడారు. ప్రపంచంలో రోజు రోజుకూ మధుమేహ వ్యాధిగ్రస్తులు పెరిగిపోతున్నారన్నారు. దీనిపై లయన్స్ పోరాటం చేస్తుందని చెప్పారు. ఆహార నియమాలు పాటిస్తూ వ్యాయామం చేయడం ద్వారా మధుమేహవ్యాధిని దరికి చేరకుండా చూడవచ్చునని చెప్పారు. డాక్టర్ ఎంవీ సూర్యనారాయణరాజు మాట్లాడుతూ రక్తంలో షుగర్ స్థాయి పెరగకుండా చూసుకోవాలన్నారు. వైద్యుల్ని క్రమం తప్పకుండా కలుస్తుండాలన్నారు. అధిక దాహం, ఆకలి, మూత్ర విసర్జన, బరువు కోల్పోవడం వంటి లక్షణాలుంటాయని చెప్పారు. వైద్య శిబిరాన్ని లయన్స్ ప్రతినిధి గొంట్లా కృష్ణమూర్తి ప్రారంభించారు. క్లబ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో రెండు ఇళ్లు దగ్ధం

బాధిత కుటుంబాలకు ఎమ్మెల్యే గ్రంధి ఆర్థిక సాయం



ఆర్థిక సాయం అందజేస్తున్న విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం(ప్రకాశం చౌక్): స్థానిక మెంటేవారి తోటలో మంగళవారం తెల్లవారు జామున విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో 8 పోర్షన్ల గల రెండు తాటాకిళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. జిల్లా అగ్నిమాపక అధికారి శ్రీనివాసరావు పరివేక్షణలో సిబ్బంది మంటలను అదుపు చేశారు. సుమారు రూ.9 లక్షల ఆస్తి నష్టం ఉంటుందని, ప్రమాదంలో ఎవరికీ ఏమి కాలేదని ఫైర్ ఆఫీసర్ తెలిపారు.

బాధితులను ఆదుకుంటాం..

అగ్ని ప్రమాద బాధితులను ప్రభుత్వ పరంగా అన్ని విధాలుగా ఆదుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ తెలిపారు. మెంటేవారి తోటలో సంఘటన స్థలానికి చేరుకుని బాధితులను పరామర్శించారు. అనంతరం ఒక్కొక్క కుటుంబానికి రూ.15 వేలు చొప్పున ఆయన వ్యక్తిగతంగా సాయం చేశారు. బాధితులతో మాట్లాడుతూ అందరికీ పక్కా ఇళ్లు మంజూరుకు కృషి చేస్తామన్నారు. పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

సొసైటీల ద్వారా విశిష్ట సేవలు

కాళ్ల: సొసైటీల ద్వారా రైతులకు మరిన్ని విశిష్ట సేవలు అందించాలని రాష్ట్ర సహకార యూనియన్ డిప్యూటీ రిజిస్ట్రార్ కె.వెంకటేశ్వరరావు అన్నారు. 70వ సహకార వారోత్సవాలు సందర్భంగా మంగళవారం స్థానిక సొసైటీ కార్యాలయంలో సప్తవర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమంలో సొసైటీ సీఈవో జంపన సాయిగీత, భీమవరం డీఎల్‌సీఓ ఎస్‌డీఎల్‌సీఓ సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రంథాలయాలతో జ్ఞాన సంపద

సాక్షి, భీమవరం: విద్యార్థులకు బాల్యం నుంచే గ్రంథాలయాలను అలవాటు చేయాలని, గ్రంథాలయాల ద్వారా జ్ఞాన సంపద కలుగుతుందని రాష్ట్ర గౌడ కార్పొరేషన్ డైరెక్టర్ కామన నాగేశ్వరరావు అన్నారు. భీమవరం పట్టణంలోని డాక్టర్ వైఎస్సార్ మెమోరియల్ ప్రథమ శ్రేణి శాఖా గ్రంథాలయంలో మంగళవారం 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా విద్యాశాఖాఅధికారి ఆర్.వెంకటరమణ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ పిల్లలను అమితంగా ప్రేమించే మాజీ ప్రధాని జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని బాలల దినోత్సవంగా జరుపుకుంటూ గ్రంథాలయ వారోత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి డీఈవోను సత్కరించారు. కార్యక్రమంలో గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, మెంటే పార్థసారథి, కలిగొట్ల గోపాలశర్మ, చదువు వరుల సంఘం అధ్యక్షుడు అరసవల్లి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

వీరవాసరం: జిల్లాలోనే తొలి గ్రంథాలయం రాయకుదురులో ఏర్పాటు చేయడం ఈ ప్రాంత వాసులకు ఆనందదాయకమని గ్రామ సర్పంచ్ గెడ్డం భారతి అన్నారు. జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం స్థానిక గ్రంథాలయం వద్ద జాతీయ పతాకావిష్కరణ నిర్వహించారు. వీరవాసరంలోని బోను పవిడియ శాఖా గ్రంథాలయం జరిగి వారోత్సవాల్లో విద్యార్థులకు పుస్తక అభ్యసనంపై అవగాహన కల్పించారు. సర్పంచ్ చికిలే మంగతాయారు తదితరులు పాల్గొన్నారు.

కాళ్ల: మండలంలోని కోపల్లె శాఖా గ్రంథాలయంలో గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా ప్రారంభమైయ్యాయి. మాజీ ప్రధాని జవహర్ లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని చిన్నారులకు స్వీట్స్ పంచారు.